మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

9.4.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 349 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


## పరుగు తేడాతో గుజరాత్ ఉత్కంఠ విజయం



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

**15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్**

**హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్**

గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. 4

### కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

**ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్**





# లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయిల్

4

**10 నిమిషాల్లో 100 వైమానిక దాడులు**

**పదుల సంఖ్యలో అమాయకుల బలి**

**ఆస్పత్రుల్లో వందలాది మంది క్షతగాత్రులు**

**బీరూట్ నగరమంతా దట్టమైన నల్లటి పొగలు**

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు



.. వివరాలు 2లో

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

**ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా**



.. వివరాలు 4లో



# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**

**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**

**సీఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**జనతా న్యూస్, హైదరాబాద్ :** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్

మిగతా 2 లో

## సీఎం రేవంత్‌తో రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ భేటీ

**సీఎంతో భేటీ అయిన టాటా పవర్ స్టక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**



# కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీశ్ రావు బహిరంగ లేఖ**

కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**

**రూ.41,533.81 కోట్లు కేటాయింపు**

**జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం**

4

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**




3

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు.



4

# భవానీపూర్‌లో మమత నామినేషన్

**భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు**

**నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి**

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలుపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**

నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు.



# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి

మొదటి పేజీ తరువాయి

కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.



### సీఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎ-ఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్8 :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ పక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

### దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** యుద్దానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి

**హైదరాబాద్,ఏప్రిల్8 :** ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

### యువతిపై ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ పలుమార్లు అఘాయిత్యం

### ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్8 :** బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై ట్రైనీ ఇన్ స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సంస్థలో శిక్షణ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కేరళకు చెందిన నసిముద్దీన్ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు . ఈ కేసులో నసీముద్దీన్ కు సహకరించిన దమ్మాయిగూడ కు చెందిన మరొక శిక్షణ ఇచ్చే ఇన్స్పెక్టర్ సల్మాన్. యువతి పై అత్యాచారం జరిపి వీడియోలు ఫోటోలు తీసుకుని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు నసీముద్దీన్. ట్రైనింగ్ కోసం వచ్చిన యువతిని మాయ మాటలతో లొంగ దీసుకున్న ట్రైనర్ నసిముద్దీన్. పలు మార్లు వేధింపులకు పాల్పడడంతో యువతి ట్రైనింగ్ ఆపేసింది. 2025 అత్యాచారం జరిగిన ప్రాంతం బేగంపేట పరిధిలో ఉండడం తో బేగంపేట పోలిస్ లకు ఫిర్యాదు చేసింది. జనవరి 2025 నుండి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్లు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన బేగంపేట పోలీసులు నసీముద్దీన్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

### గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్

### ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు

**హైదరాబాద్,ఏప్రిల్8 :** ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

# కాలుష్య కాసారంగా బంజారా లేక్

### ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి పరిశీలన

### చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్

హైదరాబాద్,ఏప్రిల్8 : బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ఎ÷-లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మగ్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని..ఆక్రమణదారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, కాలువలపై పూర్తి స్థాయి డేటా సేకరణకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రంగనాథ్.

# కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

### అప్పడే వెళ్లి రైతులను వేధించాలా

### హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి,ఏప్రిల్8 :** ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.



# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఏప్రిల్8 :** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన**

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**హైదరాబాద్,,ఏప్రిల్ 8 :** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## గిరిజన ప్రాంత సమస్యలపై మానవతా దృక్పథంతో పనిచేయండి

**అధికారులకు దిశ నిర్దేశం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**హైదరాబాద్,ఏప్రిల్8 :** గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం పేద గిరిజనులు నివసించే ప్రతి ప్రాంతానికి చేరుకునే త్రోవ, నివసించేందుకు గూడు , అడవుల్లో చీకట్లు తొలగించే విద్యుత్ సౌకర్యం, తాగునీటి కోసం బోర్లు వంటి ప్రాథమిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మౌలిక సదుపాయాలే గిరిజనుల జీవన ప్రమాణాల పెరుగుదలకు పునాది అని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు, అటవీ శాఖ అధికారులు, గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ, అమలు దశలో ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పర్చాలంటే శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, కేటాయించిన నిధులు లక్ష్యానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. నిధులు ఉన్నా పనులు జరగకపోవడం సహించబోమని హెచ్చరించారు.అటవీ భూములు, పోడు సాగు, ఫారెస్ట్ రైట్స్ చట్టం కింద హక్కుల పత్రాల జారీ విషయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారు. అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అటవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనలు వారికి కేవలం వ్యవసాయం ఒక్కటే ఆధారం కాబట్టి అటవీ చట్టం అనుసరించి వారికి ఎక్కడ వీలు అయితే అక్కడ వారికి వ్యవసాయం చేసుకునేలా సాగు భూమిని అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అటవీశాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన యువతను ప్రభావితం చేస్తున్న కుల ధ్రువీకరణ సమస్యలపై మంత్రి ప్రత్యేక చొరవ చూపారు. హైకోర్టు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి ఎస్టీ సర్టిఫికెట్ వ్యవహారంలో శాశ్వత పరిష్కారం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ధ్రువీకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరళమైన విధానాన్ని అమలు చేయాలని సూచించారు. జిల్లాస్థాయిలో కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, అటవీ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక రవాణా సమస్యలు గిరిజనులకు అడ్డంకి కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైన చోట ప్రత్యేక అనుమతులు ఇచ్చి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అలాగే తాగునీటి సమస్య నివారణకు కొత్త బోర్లు త్రవ్వడం, పాత వనరులను

పునరుద్ధరించడం చేపట్టాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయించారు. గిరిజన గ్రామాలను స్వయంగా సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటానని తెలిపారు. నెలాఖరులోగా గిరిజన ప్రాంతాల్లో ముఖ్య సమస్యల పరిష్కారం దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని మంత్రి గడువు విధించారు. ఒక ప్రాంత సమస్యను రాష్ట్రవ్యాప్తంగా వర్తింపజేయకుండా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గిరిజన సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించినందుకు మంత్రిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచి ఘోష్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ , ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్ర నాయక్, డా. చిక్కుడు వంశీకృష్ణ, మురళి నాయక్, కోవ లక్ష్మి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, డిఎఫ్ఓలు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**ఢిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఏప్రిల్8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

**ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు**

**నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు**

**మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు

ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

## చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

**సిఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ రమణ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్8 :** చేనేత రంగంలో ఏకీకృత టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ లేఖ రాశారు. పాత విధానంలోనే టీఎస్‌సీవో ద్వారా దుస్తులు కొనుగోలు చేయాలని కోరారు. మార్చి 11 న ఇచ్చిన జీవోను యథాతథంగా అమలు చేయాలని , విద్యార్థుల యూనిఫామ్ తయారీకి సంబంధించిన 105 కోట్ల రూపాయల ఆర్డర్‌ను టీఎస్‌సీవోకు ఇవ్వాలన్నారు. వివిధ సంక్షేమ శాఖలకు అవసరమయ్యే దుస్తులను టీఎస్‌సీవో ద్వారానే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాకుండా, వేలాది కుటుంబాల జీవనాధారమని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని వెల్లడించారు. ఈ రంగాన్ని కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేనేత కళాకారులకు, కార్మికులకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు.గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ సంస్థలకు చేనేత వృత్తికి సంబంధించిన ఏ వస్తువు అవసరమైనా, రాష్ట్ర చేనేత సహకార సంస్థ ద్వారా చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు చేసే విధానం అమల్లో ఉండేదని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల నేతన్నలకు సంవత్సరం పొడవునా నిరంతర ఉపాధి లభించిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుని లక్షలాది నేతన్నల జీవనోపాధిని కాపాడాలని కోరారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

## ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

## రూ.41,533.81 కోట్లు కేటాయింపు

## జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం



**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷ాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ ర్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# యధాతథంగా కీలక వడ్డీరేట్లు

## ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా

**ముంబై :** కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పూ లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

# భవానీపూర్‌లో మమత నామినేషన్

## భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

## నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

# పశ్చిమాసియాలో కాల్పుల విరమణ

## స్వాగతించిన భారత విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ :** ఇరాన్-అమెరికాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి కోసం ఉద్రిక్తతలను తగ్గించాలి, చర్చలు, దౌత్యం కోసం పిలుపునివ్వాలని సూచించింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాల్పుల విమరణను మేము స్వాగతిస్తున్నాము. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని ఆశిస్తున్నాము. మేము గతంలో, నిరంతరం స్పష్టం చేసినట్లుగా.. కొనసాగుతున్న సంఘర్షణలకు త్వరగా ముగింపు పలకడానికి ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యం చాలా అవసరం అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ సంఘర్షణలతో ఇప్పటికే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రపంచ ఇంధర సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించింది. హార్ముజ్ జలసంధి నుండి నిరాటంకమైన నౌకాయాన స్వేచ్ఛ, ప్రపంచ వాణిజ్య ప్రవాహం కొనసాగుతుందని మేము ఆశిస్తున్నామని తెలిపింది.

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

## 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

## హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్



**వాషింగ్టన్ :** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్లు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ

# కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

## ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్ :** ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

# లెబనాన్‌పై విరుచుకు పడ్డ ఇజ్రాయిల్

## 10 నిమిషాల్లో 100 వైమానిక దాడులు

## పదుల సంఖ్యలో అమాయకుల బలి

## ఆస్పత్రుల్లో వందలాది మంది క్షతగాత్రులు

## బీరూట్ నగరమంతా దట్టమైన నల్లటి పొగలు

## కుప్పకూలిన బహుళ అంతస్తులు

## 1982 తర్వాత అతిపెద్ద వైమానిక దాడి



**టెలి అవీవ్ :** లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్ లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. దాడులు జరిగిన ప్రాంతాల్లో అంబులెన్సులు, వైద్య సిబ్బంది సహాయక చర్యలు కొనసాగి స్తున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. క్షతగాత్రులతో లెబనాన్‌లోని అన్ని ఆసుపత్రులు నిండిపోయాయని ఆరోగ్య మంత్రి తెలిపారు. 1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్గ్÷ర్ ఒప్పందంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది.

# అమెజాన్‌లో భారీగా ఉద్యోగుల తొలగింపు

## ప్రచారాన్ని ఖండించిన అమెజాన్ సంస్థ

**న్యూఢిల్లీ :** ముచ్చటగా మూడో సారి భారీగా ఉద్యోగాల కోతకు ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందంటూ ఆన్ ఫోరమ్స్, టెక్ పోర్టల్స్ వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రెండు దశల్లో భారీగా ఉద్యోగులను కొలువుల నుంచి ఈ సంస్థ తొలగించింది. తాజాగా ఈ ఏడాది మే మాసంలో మళ్లీ భారీగా ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తుందంటూ ప్రచారం జరుగుతుంది. దీంతో ఆ సంస్థ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ తాజాగా స్పందించింది. ఈ ప్రచారాన్ని అమెజాన్ ఖండించింది. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని ప్రకటించింది. చైనాకు చెందిన టెక్ పోర్టల్ లీ ఫెంగ్ నెట్‌వర్క్ సైతం ఈ వార్తను ప్రచురించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్, మానవ వనరుల విభాగంలోని ఉద్యోగులపై ఈ ప్రభావం ఉండవచ్చని చైనా టెక్ పోర్టల్ వివరించింది. అలాగే ఎల్5 నుంచి ఎల్7 ఉద్యోగ స్థాయిల్లోని మేనేజర్లు, వైట్ కాలర్ ఉద్యోగులపై కూడా ఈ ప్రభావం ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతుంది. కానీ గిడ్డంగి, లాజిస్టిక్స్ సిబ్బందిపై ఈ ప్రభావం ఉండదని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ కార్పొరేట్ కంపెనీ ఇప్పటికే 2025 అక్టోబర్‌లో 14 వేల మంది, 2026 జనవరిలో 16 వేల మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. ఈ సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం కోసం సీఈవో ఆండీ జస్సీ నేతృత్వంతో ఈ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను చేపట్టింది. మరోవైపు ఐఏ, మౌలిక సదుపాయాలలో అమెజాన్ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతుంది. ఈ పెట్టుబడులను పెంచుకొంటూ పోతుంది. ఏఐ వినియోగం పెరిగే కొద్ది.. ఉద్యోగుల పాత్ర మునుపటి స్థాయిలో ఉండక పోవచ్చుననే అభిప్రాయాన్ని అమెజాన్ సంస్థ తాజాగా వ్యక్తం చేస్తోంది. 2022 నుంచి ఇప్పటి వరకు 57 వేల మందికిపైగా ఉద్యోగులను అమెజాన్ తొలగించిన విషయం విదితమే.

# ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

## భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ :** ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
గురువారం 9 ఏప్రిల్ 2026


# పరుగు తేడాతో గుజరాత్ ఉత్కంఠ విజయం

## గిల్, బట్లర్, సుందర్ విజృంభణ

## రాహుల్, మిల్లర్ పోరాటం వృథా




**ఢిల్లీ :** ఐపీఎల్‌లో మరో పోరు అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరి వరకు గెలుపు దోబూచులాడిన మ్యాచ్‌లో ఢిల్లీపై గుజరాత్‌దే పైచేయి అయ్యింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో గుజరాత్ ఒక పరుగు తేడాతో ఢిల్లీపై ఉత్కంఠ విజయం సాధించింది. టైటాన్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 209/8 స్కోరు చేసింది. ఓపెనర్ కేఎల్ రాహుల్(52 బంతుల్లో 92, 11ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఒంటరిపోరాటం చేయగా, ఆఖర్లో మిల్లర్(20 బంతుల్లో 41నాటౌట్, 3ఫోర్లు, 3సిక్స్‌లు) గెలుపు ప్రయత్నాలు ఫలించలేదు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన చివరి ఓవర్‌లో విజయానికి 13 పరుగులు అవసరమైన దశలో తొలి బంతిని ఫోర్ కొట్టిన నిగమ్ మరుసటి బంతికే ఔటయ్యాడు.

మూడో బంతికి కుల్దీప్ సింగిల్ తీయగా, నాలుగో బంతిని మిల్లర్ భారీ సిక్స్‌తో స్టేడియం బయటికి పంపాడు. దీంతో సమీకరణం కాస్తా రెండు బంతుల్లో రెండింటికి మారింది. ఐదో బంతికి పరుగు తీయలేకపోయిన మిల్లర్..ఆఖరి బంతిని షాట్ ఆడటంలో విఫలమై కుల్దీప్ రనౌట్‌కు కారణమయ్యాడు. కీపర్ బట్లర్ విసిరిన త్రో వికెట్లకు తాకగా, ఈ సీజన్‌లో గుజరాత్ తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అంతకుముందు ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లకు 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 210 రన్స్ చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (45 బంతుల్లో 70, 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), వాషింగ్టన్ సుందర్ (32 బంతుల్లో 55, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), జోస్ బట్లర్ (27 బంతుల్లో 52, 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ శతకాలతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.

### గిల్ షో..

టాపార్డర్ రాణించడంతో మొదట బ్యాటింగ్‌కు వచ్చిన టైటాన్స్ అదరగొట్టింది. నిలకడగా ఆడే సాయి సుదర్శన్ (12)ను ముకేశ్ మూడో ఓవర్లోనే పెవిలియన్‌కు పంపినా బట్లర్, సుందర్ అండతో కెప్టెన్ గిల్ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్ ఆడాడు. ఆరంభంలో నెమ్మదిగా మొదలెట్టి క్రీజులో కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించే అలవాటున్న అతడు.. అదే సూత్రాన్ని ఫాలో అయ్యాడు. సాయి నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన బట్లర్.. పవర్ ప్లేలో ఢిల్లీ బౌలర్లపై శివాలెత్తాడు. ముకేశ్ ఐదో ఓవర్లో 6, 6, 4, 6తో 23 రన్స్ పిండుకున్న అతడు.. అక్షర్ బౌలింగ్‌లో డబుల్‌తో 24 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తిచేశాడు. కానీ కుల్‌దీప్ తన తొలి ఓవర్లోనే బట్లర్‌ను బౌల్డ్ చేసి క్యాపిటల్స్‌కు బ్రేక్ ఇచ్చాడు. బట్లర్ ఔట్ అయ్యేసరికి (8 ఓవర్లకు) 14 పరుగులే చేసిన జీటీ సారథి.. కుల్‌దీప్ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్ మార్చాడు. విప్రాజ్ 12వ ఓవర్లో సుందర్ రెండు ఫోర్లు, సిక్స్ బాదగా గిల్ సైతం బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. 33 బంతుల్లో అర్ధశతకం సాధించిన గిల్.. కుల్‌దీప్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లతో జోరు పెంచాడు. కానీ ఎంగిడి తన ఆఖరి ఓవర్లో గిల్‌ను ఔట్ చేయడంతో 104 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. చివర్లో వాషింగ్టన్ మెరుపులతో జీటీ 200 పరుగుల మార్కును దాటింది.

### క్యాపిటల్స్ పోరాడినా..

ఢిల్లీ ఛేదన ధాటిగానే ఆరంభమైనా మధ్యలో తడబాటుకు గురైన ఆ జట్టును రాహుల్, మిల్లర్ ఆదుకున్నారు. ఓపెనర్లు పతుమ్ నిస్సంక (24 బంతుల్లో 41, 6 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ తొలి వికెట్‌కు 76 రన్స్ జోడించి గట్టి పునాధి వేశారు. సిరాజ్ తొలి ఓవర్లోనే మూడు బౌండరీలు కొట్టిన నిస్సంక.. అశోక్ విసిరిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో 4, 6, 4, 4తో రెచ్చిపోయాడు. ప్రసిద్ధ్ తన రెండో ఓవర్లో తొలి బంతికే నిస్సంకను పెవిలియన్ చేర్చినా మిగిలిన ఐదు బంతుల్లో రాహుల్ రెండేసి ఫోర్లు, సిక్స్‌లతో హాఫ్ సెంచరీ నమోదుచేశాడు. అయితే రషీద్ పదో ఓవర్ వరుస బంతుల్లో నితీశ రాణా (5), సమీర్ రిజ్వీని డకౌట్ చేయడంతో క్యాపిటల్స్ కష్టాల్లో పడింది. ఈ క్రమంలో మిల్లర్‌తో జతకలిసిన రాహుల్...జట్టును గెలిపించే ప్రయత్నం చేశాడు. అయితే గాయంతో మిల్లర్ రిటైర్‌హర్ట్‌గా వెనుదిరుగగా, క్రీజులోకి వచ్చిన స్టబ్స్(7) అనుకోని రీతిలో రనౌట్‌గా వెనుదిరిగాడు. సిరాజ్ 17వ ఓవర్‌లో చివరి బంతికి రాహుల్ ఔట్ కావడంతో సమీకరణం 18 బంతుల్లో 45కు చేరుకుంది. 19వ ఓవర్‌లో సిరాజ్‌ను మిల్లర్ 6, 4,6 కొట్టడంతో 23 పరుగులు వచ్చి చేరాయి.

### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్ : 20 ఓవర్లలో 210/4 (గిల్ 70, వాషింగ్టన్ 55, ముకేశ్ 2/55, ఎంగిడి 1/24);

ఢిల్లీ: 20 ఓవర్లలో 209/8(రాహుల్ 92, మిల్లర్ 41 నాటౌట్, రషీద్ 3/17, ప్రసిద్ధ్ 2/52)

# ఐపీఎల్‌ను వెంటాడుతున్న అకాల వర్షాలు..

ఐపీఎల్ 2026 సీజన్‌ను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. గత రెండు రోజులుగా వరుణుడు మ్యాచ్‌లకు ఆటంకం కలిగిస్తున్నాడు. సోమవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇక మంగళవారం గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. దీంతో మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి నేడు ఢిల్లీ వేదికగా జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ పైనే పడింది. ఈ మ్యాచ్‌కు వాన దేవుడు ఆటంకం కలిగిస్తాడా..? ఢిల్లీలో ఈ రోజు వాతావరణం ఎలా ఉంటుంది అన్న దానిపైనే ఉంది. అక్యూవెదర్ ప్రకారం ఢిల్లీలో ఉదయం పూట వాతావరణం చాలా స్పష్టంగా ఉంటుంది. అయితే.. మధ్యాహ్నం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం 51 శాతం ఉందని అంచనా వేసింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య వర్షం పడే అవకాశం ఉంది. అయితే.. మ్యాచ్ జరిగే సమయం రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎలాంటి వర్షం పడదని తెలిపింది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని తెలిపింది. అయితే.. మధ్యాహ్నం పడిన వర్షం తరువాత మైదానాన్ని ఎంత త్వరగా సిద్దం చేస్తారనే దానిపైనే పూర్తి మ్యాచ్ జరగనుందా..? ఓవర్లను కుదిస్తారా..? అన్నది ఆధారపడి ఉంది.

## సత్తా చాటుతున్న సందీప్ శర్మ

ఐపీఎల్ 2026లో ఉత్కంఠ మ్యాచ్ లు జరుగుతున్నాయి. కొంతమంది బ్యాటర్లు, మరికొంతమంది బౌలర్లు తమ సత్తా చాటుతూ అటు పరుగులు, ఇటు వికెట్లు కొల్లకొడుతున్నారు. ఈ క్రమంలో ఓ ప్లేయర్ మాత్రం తనమైన శైలిలో స్టార్ ప్లేయర్లకు వరుసగా షాక్ లు ఇస్తూ దూసుకెళ్తున్నాడు. ఈ 32 ఏళ్ల ప్లేయర్ వచ్చిన అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటూ కీలక మ్యాచ్ ల్లో వికెట్లు తీస్తూ సత్తా చాటుతున్నాడు. అయితే, ఈ ప్లేయర్ కు భారత జట్టు తరపున ఆడే అవకాశాలు చాలా తక్కువగా వచ్చాయి. కానీ, ఐపీఎల్ లో మాత్రం తన దూకుడు చూపిస్తూ స్టార్ ప్లేయర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఈ ప్లేయర్ ఎవరో అని ఆలోచిస్తున్నారా.. ఆయన పేరు సందీప్ శర్మ.సందీప్ వర్మ ఇప్పటి వరకు ఐపీఎల్ లో మూడు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా 140 మ్యాచ్ లు ఆడి 149 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ వికెట్లలో చాలా వరకు స్టార్ ప్లేయర్లవే ఉండడం గమనార్హం. వాళ్ల వికెట్లు తీయడం సందీప్ శర్మకు వెన్నతో పెట్టిన విద్యలా మారింది.సందీప్ శర్మ తీసిన పెద్ద పేర్లలో విరాట్ కోహ్లీ ముందున్నాడు. ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ పాలిట విలన్ లా మారాడు. ఆ తర్వాత లిస్ట్ లో రోహిత్ శర్మ, క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లుఉన్నారు. ఆ తర్వాత లిస్ట్ లో శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.విరాట్ కోహ్లీని 7 సార్లు పెవిలియన్ చేర్చిన సందీప్ శర్మ. ఆ తర్వాత రోహిత్ శర్మను 6సార్లు ఔట్ చేశాడు. ఇక క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లను నాలుగుసార్లు ఔట్ చేశాడు. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లను తలో మూడు సార్లు ఔట్ చేశాడు. అయితే, ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటంటే, సందీప్ శర్మ అత్యధికసార్లు ఔట్ చేసిన ఆటగాళ్లంతా టాప్ ఆర్డర్ లోనే ఉండడం గమనార్హం.

# ముంబై గూటికి వైభవ్ సూర్యవంశీ?




ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డు సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాడు. 15 ఏళ్ల ప్రాయంలోని జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ బౌలర్‌ను చీల్చి చెండాడిన ఈ యువ సంచలనంపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే రాజస్థాన్ రాయల్స్ కనుగొన్న ఈ విలువైన వజ్రాన్ని ముంబై ఇండియన్స్ తన్నుకుపోయే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ముఖ్యంగా మాజీ సెలెక్టర్ జతిన్ పరాంజపే చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన రాత్రి జతిన్ పరాంజపే ఎక్స్ వేదికగా ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. "వైభవ్ సూర్యవంశీ ఈరోజు తన భవిష్యత్తు జట్టుతో తలపడుతున్నాడు" అని ఆయన పేర్కొన్నారు. దీని అర్థం వైభవ్ త్వరలోనే ముంబై ఇండియన్స్‌లోకి వెళ్లబోతున్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. సాధారణంగా యువ ప్రతిభను గుర్తించి స్టార్స్‌గా మార్చడంలో రాజస్థాన్ రాయల్స్ ముందున్నా.. వారిని ఎక్కువ కాలం జట్టులో ఉంచుకోవడంలో విఫలమవుతోందనే విమర్శలు ఉన్నాయి. జోస్ బట్లర్, సంజూ శాంసన్ వంటి స్టార్లను వదులుకోవడమే ఇందుకు నిదర్శనం. వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ 2025 మెగా వేలంలో కేవలం రూ.1.10 కోట్లకు మాత్రమే దక్కించుకుంది. కానీ ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఫామ్, టాలెంట్ చూస్తుంటే.. 2027 మెగా వేలంలో వైభవ్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా మారే అవకాశం ఉంది. రిషబ్ పంత్ రికార్డును చెరిపేస్తూ వైభవ్ సూర్యవంశీ కోసం ఏకంగా రూ.30 కోట్లు వెచ్చించడానికి కూడా ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంచైజీలు వెనుకాడవని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రేడింగ్ ద్వారా లేదా వచ్చే మెగా వేలంలో ముంబై అతడిని దక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం 15 ఏళ్లు నిండిన వైభవ్ సూర్యవంశీ.. ఇప్పుడు సీనియర్ టీమిండియాకు ఆడేందుకు అర్హత సాధించాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్యవంశీ.. విదేశీ గడ్డపై కూడా సెంచరీలు బాదాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ఇప్పటికే ఈ కుర్రాడిపై కన్నేసిందియ వైభవ్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే అతిత్వరలోనే వైభవ్ టీమిండియా నీలి రంగు జెర్సీలో కనిపించడం ఖాయం. ఓ వైపు అంతర్జాతీయ క్రికెట్, మరోవైపు ఐపీఎల్ కాంట్రాక్టులతో వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో అత్యంత సంపన్న క్రికెటర్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## వైభవ్ బ్యాటింగ్‌కు పిచ్చోడినయ్యా..


### సూర్యవంశీపై పాండ్యా ప్రశంసల జల్లు

రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. 15 ఏళ్ల వయసులోనే అతను ఆడుతున్న ఫియర్‌లెస్ గేమ్ చూసి పిచ్చోడినయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గౌహతి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. తమ ఓటమికి చెత్త బౌలింగే కారణమని అంగీకరించాడు. పవర్ ప్లేలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన హార్దిక్.. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించాడు. 'మా బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం. బ్యాటింగ్ ఏ మాత్రం కాదు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయాం. రాజస్థాన్ రాయల్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ ఓటమికి మా బౌలర్లు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్ యూనిట్‌గా మేం ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ రాజస్థాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఈ ఓటమికి బ్యాటింగ్ ఏ మాత్రం కారణం కాదు. ఈ ఓటమికి ఖచ్చితంగా మా బౌలింగ్ విభాగమే బాధ్యత వహించాలి. టీ20 క్రికెట్‌లో రెండు బంతులతో ఫలితం మారిపోతుంది. 27 పరుగుల తేడాతో ఓడిపోయామంటే.. ఐదు బంతులు మంచిగా వేయాల్సింది. అలా వేసి ఉంటే ఐదు సిక్సర్లు వచ్చేవి కావు. మేం సరైన బంతులు వేసి ఉంటే కచ్చితంగా ఈ మ్యాచ్ గెలిచేవాళ్లం. కానీ రాజస్థాన్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఆ తర్వాత మేం ఎంత ప్రయత్నించినా విజయం దక్కలేదు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడటం చూసి షాకయ్యాను. ఈ మ్యాచ్‌కు సిద్దమయ్యేటప్పుడు అతని గురించి మేం మాట్లాడుకున్నాం. అతను బ్యాటింగ్ చేసినా విధానం.. ఫియర్‌లెస్ గేమ్, షాట్ సెలెక్షన్ అద్భుతం.. అమోఘం. భవిష్యత్తులో అతను ఇంకా మెరుగ్గా రాణించాలని కోరుకుంటున్నాను. ఈ మ్యాచ్‌లో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి మ్యాచ్‌కు సిద్దమవుతాం. రేపు ఉదయం సూర్యుడు ఉదయించినట్లే మేం కూడా పుంజుకుంటాం. మా తప్పులను సరిదిద్దుకొని ఆర్‌సీబీతో తదుపరి మ్యాచ్‌కు సిద్దమవుతాం.'అని చెప్పుకొచ్చాడు.

# డయాన్ ఫారెస్టర్ తుఫాన్ బ్యాటింగ్



ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ లో డయాన్ ఫారెస్టర్ అనే 25 ఏళ్ల ఎడమచేతి వాటం ఆల్ రౌండర్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రావల్పిండి జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్లేయర్.. మైదానంలో దిగితే చాలు బౌండరీల మోత మోగిస్తున్నాడు. ముఖ్యంగా ఏడో వరుసలో బ్యాటింగ్ కు వచ్చి విధ్వంసం సృష్టించడం ఇతడి ప్రత్యేకత. మహ్మద్ రిజ్వాన్ సారథ్యంలోని జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న ఫారెస్టర్, కేవలం రెండు మ్యాచ్‌లలోనే 7 భారీ సిక్సర్లతో 68 పరుగులు సాధించి తన సత్తా చాటాడు. డెత్ ఓవర్లలో బౌలర్లపై విరుచుకుపడుతున్న తీరు చూసి పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు సైతం అవాక్కవుతున్నారు.దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ ఆటగాడు ఈ ఏడాది న్యూజిలాండ్ తో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. ఆ సిరీస్ లో 5 మ్యాచ్‌లలో 83 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, లీగ్ క్రికెట్ లో మాత్రం అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటివరకు తన టీ20 కెరీర్ లో 29 మ్యాచ్‌లు ఆడిన ఫారెస్టర్, 141.18 స్ట్రైక్ రేట్ తో 617 పరుగులు చేశాడు. ఇందులో 31 సిక్సర్లు ఉండటం గమనార్హం. కేవలం బ్యాటింగ్ లోనే కాకుండా బౌలింగ్ లోనూ జట్టుకు ఆసరాగా నిలవగల సామర్థ్యం ఇతడికి ఉంది.ఐపీఎల్ లో ఫినిషర్ల పాత్ర పోషించే ఆల్ రౌండర్లకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా ఎడమచేతి వాటం బ్యాటర్లు భారీ సిక్సర్లు బాదగలిగితే వారికి కాసుల వర్షం కురుస్తుంది. డయాన్ ఫారెస్టర్ ప్రస్తుత ప్రదర్శన చూస్తుంటే, రాబోయే ఐపీఎల్ వేలంలో ఇతడి పేరు ప్రముఖంగా వినిపించే అవకాశం ఉంది. విధ్వంసకర బ్యాటింగ్ తో పాటు కీలక సమయాల్లో వికెట్లు తీయగల ఈ దక్షిణాఫ్రికా స్టార్, ఐపీఎల్ తదుపరి సూపర్ స్టార్ గా ఎదిగే అన్ని లక్షణాలను కలిగి ఉన్నాడని విశ్లేషకులు భావిస్తున్నారు.



# అల్లు అర్జున్ రాకా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ అందింది. తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ చేయబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'రాకా' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో అల్లు అర్జున్ మునుపెన్నడూ చూడని విభిన్నమైన అవతారంలో కనిపిస్తున్నారు. గుండుతో, కళ్లకు కాటుక పెట్టుకుని, ఒంటిపై వింత ఆకృతులతో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఆయన ఏదో 'వేర్-బీస్ట్' (జంతువుగా మారే మనిషి) తరహా పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. 'జవాన్' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఆమె ఈ చిత్రంలో ఒక వీరనారి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సుమారు 800 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో, అత్యాధునిక ÷ఎఈచీ హంగులతో రూపొందుతోంది. హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం సహా 7 భాషల్లో 2027 వేసవిలో విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. 'విజన్ బియాండ్ లిమిట్స్' హద్దులు లేని ఊహ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఆ హీరో వల్లే ఇండస్ట్రీలో ఉన్నా

సినీ ఇండస్ట్రీలో తన టాలెంట్ తో పాటూ క్రమశిక్షణతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తున్నాయి. తన కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఒక చిన్న అవకాశమే తన జీవితాన్ని పూర్తిగా మార్చిందని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా ఆ అవకాశానికి కారణమైన వ్యక్తిగా స్టార్ హీరో రణవీర్ సింగ్ పేరును ఆమె ప్రస్తావించడం విశేషం. రీసెంట్ గా ఓ పోడ్‌కాస్ట్ లో మృణాల్, తన సినీ ప్రయాణంలోని కీలక మలుపును గుర్తుచేసుకున్నారు. ఒక హెయిర్ బ్రాండ్ కమర్షియల్‌లో రణవీర్ సింగ్‌తో కలిసి నటించే అవకాశం తనకు వచ్చిందని, ఆ యాడ్ రిలీజైన వెంటనే తాను డైరెక్టర్ల దృష్టిలో పడినట్లు తెలిపారు. అదే తనకు సినిమా అవకాశాల దారిని తెరిచిందని ఆమె స్పష్టం చేశారు. రణవీర్ గురించి మృణాల్ మాట్లాడుతూ, ఆయన నా లక్కీ చార్మ్. నేను ఈ ఇండస్ట్రీలో ఉన్నానంటే అందులో ఆయన పాత్ర ఉందని మృణాల్ ఎమోషనల్ గా చెప్పారు. రణవీర్ సింగ్ యొక్క పాజిటివ్ ఎనర్జీ, ఎంకరేజ్‌మెంట్ తన కెరీర్‌కు ఎంతో దోహదపడిందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఒక స్టార్ నటుడిపై మరో నటికి ఉన్న గౌరవాన్ని మాత్రమే కాకుండా, ఇండస్ట్రీలో చిన్న అవకాశాల ప్రాధాన్యతను కూడా తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా రణవీర్ నటించిన ధురంధర్2 సినిమా గురించి కూడా మృణాల్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రణ్‌వీర్ యాక్టింగ్ లో ఉన్న డెప్త్, పాత్రకు ఇచ్చిన ప్రాముఖ్యత తనను ఆకట్టుకున్నాయని చెప్పారు. సినిమాలో తాను రణవీర్ సింగ్‌ను చూడలేదని, కేవలం హమ్జా అనే పాత్రనే చూశానని ఆమె వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది ఒక నటుడి ట్రాన్స్‌ఫార్మేషన్‌కు ఉన్న నిజమైన ప్రశంసగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక మృణాల్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మొదట టెలివిజన్ రంగంలో కుంకుం భాగ్య ద్వారా గుర్తింపు పొందారు. తరువాత లవ్ సోనియా తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ఆ తరువాత సూపర్30, సీతా రామమ్ వంటి సినిమాల్లో నటించి తన యాక్టింగ్ తో ఎన్నో ప్రశంసలందుకున్నారు. ప్రస్తుతం మృణాల్ నటించిన తాజా సినిమా డెకాయిట్ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తప్పక అందరినీ ఆకట్టుకుంటుందని మృణాల్ ఎంతో కాన్ఫిడెంట్ గా ఉంది.

# లవ్ ఇన్సూరెన్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్

## స్టేజ్‌పై దర్శకుడికి భార్య నయన్ సర్‌ప్రైజ్

విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా రూపొందింది. ఈ చిత్రాన్ని నయనతార తన బ్యానర్‌పై నిర్మించడం విశేషం. ఇటీవల ఈ సినిమా తమిళ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో దర్శకుడు విఘ్నేష్ శివన్ మాట్లాడుతుండగా, అనూహ్యంగా నయనతార స్టేజిపైకి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సడన్ ఎంట్రీతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తన భార్యను స్టేజిపై చూసిన విఘ్నేష్ భావోద్వేగానికి గురయ్యాడు. కళ్లలో నీళ్లు తెచ్చుకున్న ఆయనను నయనతార దగ్గరికి వెళ్లి కౌగలించుకొని ఓదార్చింది. ఈ సన్నివేశం అక్కడున్నవారినే కాదు, అందరిని కూడా కదిలించింది. నయనతార తన భర్తకు ఇచ్చిన భావోద్వేగ మద్దతు చూసి ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రియల్ లైఫ్‌లో నిజమైన భాగస్వామ్యం ఇదే' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# దురంధర్-2 విజయంపై స్పందించని దీపిక

## విమర్శకులకు ఘాటు సమాధానం ఇచ్చి నటి

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అయితే, ఈ సినిమా విజయంపై రణ్‌వీర్ భార్య, నటి దీపికా పదుకొణె ఇప్పటివరకూ స్పందించకపోవడంపై విమర్శలు ఎదురయ్యాయి. తాజాగా ఈ ట్రోల్స్‌పై ఆమె తనశైలిలో సమాధానమిచ్చారు. ఒక ఇన్‌స్టా పేజ్‌లో 'దీపికా తన భర్త సినిమాను ఎందుకు చూడడం లేదు. దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు' అని పెట్టిన పోస్ట్‌పై ఆమె స్పందిస్తూ.. 'మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలీదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరిని విమర్శించాలి' అంటూ వ్యంగ్యంగా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడం లేదని అనుకోవడం సరికాదని ఆమె ఈ రిప్లైతో స్పష్టంచేశారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో రూ. 1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. రణ్‌వీర్‌తో పాటు ఆర్. మాధవన్, అక్షయ్‌ఖన్నా వంటి స్టార్స్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.



# గ్లామర్ డోస్ పెంచిన జాన్వీ

అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వైట్ షార్ట్ డ్రెస్‌లో క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. సినిమాల్లో హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా భారీ రెమ్యునరేషన్ అందుకుంటున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. గ్లామర్ పరంగా సరికొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తున్న జాన్వీ లేటెస్ట్ ఫోటోషూట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ ముద్దుగుమ్మ స్టైలిష్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. జాన్వీ కపూర్ అంటేనే సోషల్ మీడియా సెన్సేషన్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో మంటలు రేపుతున్నాయి. పలుచని వైట్ షార్ట్ డ్రెస్‌లో జాన్వీ ఇస్తున్న క్యూట్ అండ్ హాట్ ఎక్స్‌ప్రెషన్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. "వావ్.. సూపర్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఎప్పటికప్పుడు తన గ్లామర్ డోస్ పెంచుతూ కుర్రకారు మతిపోగొట్టడం జాన్వీకి వెన్నతో పెట్టిన విద్య. ఏ ఫోటో పోస్ట్ చేసినా అది క్షణాల్లో వైరల్ అవ్వడం జాన్వీ క్రేజ్‌కు నిదర్శనం.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అత్యుత్తమ సేవలకు కేంద్రంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, ఏప్రిల్ 09: కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మెరుగైన వైద్య సేవలతో మహత్తరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద బుధవారం నిర్వహించిన "సేఫ్ మదర్స్ డే" కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టులు, బాల వైద్య నిపుణులు, రేడియాలజిస్టులతో సమావేశమై చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. మెటర్నిటీ వార్డులు, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్‌ను పరిశీలించి, అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి సరైన ఆహారం అందించాలని, పోషకాహార సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అవసరమైన ఇండెంట్లు సమయానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (ణజు×జ) ను కూడా పరిశీలించిన కలెక్టర్, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులు, శారీరక–మానసిక ఎదుగుదలలో సమస్యలు ఉన్నవారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. అవసరమైన పరికరాలు, సదుపాయాల కోసం ఎలాంటి లోటు ఉండనీయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందిస్తూ ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని, చిన్నారులకు ఏ లోటు రాకుండా చూసుకోవడం వైద్యుల బాధ్యత అని పేర్కొన్నారు. ఏ సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం చిన్నారుల వైద్య సంరక్షణలో రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ కృష్ణప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ జి. వీరారెడ్డి, ఏఆర్ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఉదయ్ ఆదిత్య, గైనకాలజిస్టులు, బాల వైద్య నిపుణులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యాల పెంపుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్, ఏప్రిల్ 09: జిల్లాలో యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు మరియు ఫ్యూచర్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ రుచి గుప్తాతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమలు, కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను తయారు చేయడంలో జిల్లా ఉపాధి కల్పన శాఖతో సమన్వయం చేసుకోవాలని ప్రైవేట్ సంస్థలకు సూచించారు. ఐటీఐలు మరియు ఇతర ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ అప్‌గ్రేడ్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేసి యువత ఉద్యోగ అవకాశాలను పెంపొందించేలా చూడాలని పేర్కొన్నారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తయారు చేసి ఉపాధి కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఉపాధి కల్పన శాఖ జాయింట్ డైరెక్టర్ రేఖా రాణి, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, వరంగల్ రీజినల్ ఆఫీసర్ రవీందర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, మెప్మా పీడీ స్వరూప రాణి, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజ్ మరియు టాటా, ఆదర్శ, వరుణ్ మోటార్స్, అపోలో, కరీంనగర్ డెయిరీ, రైస్ మిల్, గ్రానైట్ అసోసియేషన్, మలబార్ గోల్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్, ఏప్రిల్ 09: కరీంనగర్ నగరానికి మరింత అందాన్ని తీసుకురానున్న మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తైన పనులు, మిగిలిన పనుల స్థితి, అవసరమైన బడ్జెట్, భూ సేకరణ పురోగతి తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. బ్యూటిఫికేషన్ పనులు, రైలింగ్, గార్డెనింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ద్వారా కరీంనగర్ నగరానికి కొత్త శోభ సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇరిగేషన్, టూరిజం కార్పొరేషన్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా బైపాస్ రోడ్డు నుంచి రివర్ ఫ్రంట్ వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ ఈఈ సదయ్య, డీఈలు, తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, టూరిజం కార్పొరేషన్ ఏఈ జీవన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇవ్వాలి

**బీఎస్పీ నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముందు లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. 2020 తర్వాత లేఅవుట్ లేకుండా ఏర్పాటైన అనధికార వెంచర్లలో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని ప్రభుత్వం ఇప్పటికే జీఓ జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అనధికార లేఅవుట్లలో పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్లాట్ల కొలతల్లో తేడాలు రావడంతో కొనుగోలు దారుల మధ్య వివాదాలు తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లి వద్ద 860గా సర్వే నంబర్లలో ఇదే పరిస్థితి ఉన్నట్లు పేర్కొన్నారు. కొలతల్లో తేడాలు ఉంటే ముందుగా సర్వేయర్‌తో కొలిపించి హద్దులు నిర్ణయించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొన్నిచోట్ల రోడ్లను కూడా ఆక్రమించే పరిస్థితులు కనిపిస్తున్నాయని, అలాగే సెట్‌బ్యాక్ లేకుండా ఇళ్లు నిర్మించడం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ, రహదారుల విషయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడే అవకాశముందని అన్నారు. ఈ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని అంశాలను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ నిబంధనల ప్రకారం పర్మిషన్లు ఇవ్వాలని బీఎస్పీ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

## హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ జాతరలో చీరలు,జాకెట్ ముక్కల టెండర్ రద్దు చేయాలి

**భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్న ఆరోపణ**

**పాత వేలంపాట విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి**

**బుక్కయ్య, దాసరి వర్గాల జీవనోపాధిపై ప్రభావం**

**రాష్ట్ర సంచార (ఎంబీసీ) జాతుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల సమ్మయ్య**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర సందర్భంగా అమ్మవారికి సమర్పించే చీరలు, జాకెట్ ముక్కలు, పట్టు వస్త్రాలపై నిర్వహిస్తున్న టెండర్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర సంచార (ఎంబీసీ) జాతుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల సమ్మయ్య (కట్కూర్) ప్రభుత్వాన్ని కోరారు.గతంలో భక్తులు సమర్పించిన వస్త్రాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో వేలంపాట ద్వారా భక్తులకు తక్కువ ధరలకు అందించేవారని తెలిపారు. అయితే గత ఎనిమిదేళ్లుగా టెండర్ విధానం అమలు చేస్తుండటంతో టెండర్ దారులు వాటిని తిరిగి భక్తులకు అమ్మి మళ్లీ అమ్మవారికి సమర్పించే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. అలాగే దశాబ్దాలుగా జాతరలో పసుపు, కుంకుమ, చీరలు తదితర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న బుక్కయ్యవారు, దాసరి వర్గాలకు ఉపాధి దెబ్బతింటోందని తెలిపారు.కాబట్టి ఏప్రిల్ 9న జరగనున్న టెండర్‌ను రద్దు చేసి భక్తుల భావాలను, సంప్రదాయ వృత్తులను కాపాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.

## బెజ్జంకి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని బుధవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవో కె. శ్రీధర్ రెడ్డి,ల సమక్షంలో లెక్కించడం జరిగిందని, దేవాలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఆదాయ వివరాలు: వివిధ దుకాణాల బహిరంగ వేలం ద్వారా 11,98,500₹, హుండీ ఆదాయం 6,80,883 రు, సమకూరగా , బ్రహ్మోత్సవాలకు వచ్చిన మొత్తం ఆదాయం 18,79,383 రూపాయల ఆదాయం సమకూరినట్లు, ఇట్టి ఆదాయాన్ని దేవాలయ బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం మధుసూదనా చారి, గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, ఉప సర్పంచ్ ధూమాల మహేష్, దేవాలయ పాలకవర్గ సభ్యులు గుబిరే చంద్రయ్య, పొట్లపల్లి ప్రభాకర్, బర్ల రాజయ్య, బెజుగం విశ్వ ప్రసాద్, జయ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లోనే నరసింగరావు, నరసింహారెడ్డి, మహేష్, కిషన్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శేషం సునీత , ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట హనుమాన్ దేవాలయాన్ని ధూప దీపంలో చేర్చండి

**హనుమాన్ దేవాలయ సేవకుడు నార్ల బాలచంద్రం.**



జనతన్యూస్ బెజ్జంకి : మండలంలోని బేగంపేట గ్రామంలో గల పురాతన భక్త ఆంజనేయ ఆలయాన్ని గ్రామస్తులు చందాలు సమకూర్చుకొని ఆలయ అభివృద్ధి చేసుకోవడం జరిగింది. 25 సంవత్సరాల నుండి ప్రతిరోజు హనుమాన్ భక్తుడు నార్ల బాలచంద్రం వేకువ జామునే ఆలయాన్ని శుద్ధి చేసి, స్వామిని అలంకరించి , సొంత ఖర్చులతో నిత్యం ధూపం, దీపం, నైవేద్యం సమర్పించడం జరుగుతుంది. ఇట్టి పురాతన ఆలయానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ లు దేవదాయ ధర్మదాయ శాఖకు సిఫార్సు చేసి ప్రభుత్వం నుండి ఆలయానికి ధూపం, దీపం, నైవేద్యం ఖర్చులు మంజూరు చేయించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్



జనతన్యూస్ బెజ్జంకి : మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గల అంబేద్కర్ కూడలి, ఎల్లమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో, ప్రజలు కొంతకాలంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్ పంచాయతీ సిబ్బందితో కలిసి రెండు మోటార్లను ఫిటింగ్ చేసి నీటి సమస్యను పరిష్కరించినట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేషి వినీత్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, పాలకవర్గ సభ్యులు మంకాల మోహన్, నిషాని అనిల్, మంకాల మిథన్, కోరుకొప్పుల పార్వతి, బుర్ర పద్మ ఒగ్గు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాలు

**పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ, 13వ వార్డు గోదాం గడ్డ అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాలు ఉత్సాహంగా సాగాయి.ఈ సమావేశాల్లో సంబంధిత వార్డు కౌన్సిలర్ల పర్యవేక్షణలో నూతన కమిటీ సభ్యుల ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. సంజీవయ్య కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి 17వ వార్డు కౌన్సిలర్ గాదపాక రవీందర్ అధ్యక్షత వహించగా, 13వ వార్డు గోడంగడ్డ కేంద్రంలో జరిగిన సమావేశానికి కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్ నేతృత్వం వహించారు.ఈ కార్యక్రమాల్లో 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్, 2వ వార్డు కౌన్సిలర్ బూరుగు లతా కిష్టస్వామి పాల్గొని కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు. అనంతరం జరిగిన చర్చలో ఆరోగ్య లక్ష్మి పథకం అమలు తీరును, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ సేవలపై లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ప్రతినిధులు కోరారు. ఈ సమావేశాల్లో వివో ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు, తల్లులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం, పోషణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణంలోని పోచమ్మవాడ అంగన్వాడి కేంద్రంలో (2వ వార్డు, 14వ వార్డు పరిధిలో) బుధవారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అంగన్వాడి కేంద్రానికి కొత్త కమిటీని ఎంపిక చేసి సభ్యుల బాధ్యతలను వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడు తూ...అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి ముఖ్యమైన వేదికలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిని... చిన్నారుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే ప్రారంభ దశ నుంచే పోషకాహారం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలిని ఆమె సూచించారు.అంగన్వాడి సిబ్బంది తల్లిదండ్రులకు పిల్లల పోషణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బూరుగు లతా కిష్టస్వామి, అంగన్వాడి టీచర్ బి సరిత, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ



సిరిసిల్ల. ఏప్రిల్ 8. జనత న్యూస్ : సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్ర తను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైనా దాడిలో లేగదూడ మృతి

చిగురుమామిడి,జనత న్యూస్: మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో హైనా దాడిలో ఒక లేగదూడ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గందె భాస్కర్ అనే రైతు తన పశువులను మంగళవారం రాత్రి వ్యవసాయ పొలం వద్ద కట్టివేశారు.బుధవారం ఉదయం ఆయన పొలానికి వెళ్లి చూడగా, గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో లేగదూడ తీవ్ర గాయాలతో మరణించి ఉంది.మృతదేహంపై ఉన్న గాయాలను బట్టి అది హైనా దాడి అయి ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. బాధిత రైతు వెంటనే ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పెంచుకున్న పశువు అటవీ జంతువు దాడిలో మృత్యువాత పడటంతో రైతు భాస్కర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. పొలాల వద్ద వన్యప్రాణుల సంచారం పెరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## సబ్ స్టేషన్ స్థల పరిశీలన.



సిరిసిల్ల . ఏప్రిల్ 8. జనత న్యూస్. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని తంగళ్లపల్లి సెక్షన్ పరిధిలో రామన్నపల్లి గ్రామంలో ప్రతిపాదిత 33/11 కేవీ కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి బుధ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన సదుపాయాలు, విద్యుత్ లైన్ల కనెక్టివిటీ వంటి అంశాలను ఆయన సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా రామన్నపల్లితోపాటు బద్దెనపల్లి, బస్వాపూర్, అంకుసాపూర్, రామోజీపేట పరిసర గ్రామాలకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించగలమని తెలిపారు. ఈ ఉపకేంద్రం వలన ప్రస్తుతం ఉన్న నేరెళ్ల, లక్ష్మీపూర్ మరియు తంగళ్ళపల్లి ఉపకేంద్రాలకు భారం తగ్గుతుందని తెలియజేశారు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ను ప్రణాళికాబద్ధంగా నిర్మించనున్నట్లు, అవసరమైన అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సంబంధిత సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ అంజయ్య , ఏడిఈ గోపీనాథ్, ఏఈ మధుకర్, మరియు గ్రామ సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్, ఉప సర్పంచ్ ఘనపురం శ్రీనివాస్, మరియు నాయకులు ఆత్మకూరి రంగయ్య గ, గ్రామ రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.

# యువజన అభివృద్ధికి రాంబాబు సేవలు విశేషం: మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్, ఏప్రిల్ 09: కరీంనగర్ జిల్లాలో యువజన అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా యువజన అధికారి రాంబాబు విశేషంగా కృషి చేశారని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్లోని మై భారత్ కేంద్రంలో రాంబాబు బదిలీ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. యువతలో అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఆయన చేపట్టిన వినూత్న కార్యక్రమాలు జిల్లాలో మంచి ఫలితాలు సాధించాయని తెలిపారు. రాంబాబు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, యువజన రంగంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని మేయర్ కొనియాడారు. బదిలీపై వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ, కొత్త స్థానంలో కూడా అదే తపనతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు మాట్లాడుతూ సేవాభావంతో, కృషితో యువతను ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ ప్రోగ్రామ్ అధికారి బి. రవీందర్, కార్పొరేటర్లు చంద్ర, గాజా రమ శివరాం, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, ముతునూరి హరీష్, తొర్తి శ్రీనివాస్, స్వామి, విష్ణువర్ధన్, తాడూరి శివకృష్ణ, అశోక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**మాట నిలబెట్టుకున్నా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్**

**బీఆర్ఎస్ సర్పంచులు గెలిస్తే వాటర్ ప్లాంట్ ఇస్తానన్న హామీ**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపిస్తే ఆ గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తనని ప్రచారంలో హామీ ఇచ్చిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. హామీ నిలబెట్టుకోవడంలో భాగంగా మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ తిరుపతి గెలవగా రావుల రమేష్ సొంతంగా వాటర్ కూలింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసినారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. కేవలం నిర్వాహణ ఖర్చులు తీసుకుని గ్రామస్తులకు కూల్ వాటర్ అందుబాటులో ఉంచాలని రావుల రమేశ్ గ్రామ పాలకవర్గానికి సూచించారు. మిగతా తమ సర్పంచులు ఉన్న గ్రామాల్లో కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి, ఉప సర్పంచ్ మేకల మహేష్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, సమ్మయ్య, సతీష్, పరశురాములు, రవి, శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని రమేశ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## రేణికుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఏర్పాటు

కరీంనగర్, ఏప్రిల్ 09: సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 26న తిమ్మాపూర్ మండలం రేణికుంట ఉప మండలంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బుధవారం కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి "శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ జేటీశ్వర కాశి విశ్వనాథ ఆలయ హిందూ సమ్మేళన సమితి"గా నామకరణం చేశారు. కమిటీ అధ్యక్షుడిగా దేవరాజు, కార్యదర్శిగా నీలం చంద్ర రెడ్డి నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా మల్లెతుల తిరుపతి, ఎలుక ఆంజనేయులు, కనకం కొమురయ్య, బిల్ల సంతోష్, పిస్క కృష్ణ కిషోర్, పురం కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఉప కార్యదర్శులుగా లుకర్ర మణికంఠ, నీలం జగన్ రెడ్డి, కాల్వ నరేష్, పిస్క భూమేష్, అందే శేఖర్, ఉప్పునుట్టి సాగర్ నియమితులయ్యారు. కోశాధికారిగా గాజుల అజయ్, మహిళా ప్రముఖులుగా మేడిపల్లి సత్యవతి, కొమ్మెర గీతా, నీలం స్వప్న, ప్రచార కార్యదర్శిగా నీలం రాంరెడ్డి ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మేడిపల్లి జనార్దన్ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మల్లెతుల చందు, కాల్వ శ్రీనివాస్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకతను వివరించారు. హిందూ ధర్మం, సంస్కృతి, సమాజాన్ని కాపాడుకోవడం కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఐకమత్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, దేవాలయ వ్యవస్థను బలోపేతం చేయడం, కుటుంబ వ్యవస్థను రక్షించడం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మల్కాపూర్‌లో భూమి కబ్జా యత్నం.. కేసు నమోదు

కరీంనగర్, ఏప్రిల్ 09: కొత్తపల్లి మండలం చింతకుంట పరిధిలోని మల్కాపూర్ ప్రాంతంలో భూమి కబ్జా యత్నంపై పోలీసులు కేసు నమోదు చేశారు. సర్వే నంబర్ 106/ఏలో ఉన్న తన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని పి. దేవిదాస్ రావు ఫిర్యాదు చేయడంతో కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, చింతకుంట శివారులోని మల్కాపూర్ రోడ్డుపక్కన ఉన్న తన భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు బ్లేడ్ ట్రాక్టర్‌తో భూమిని చదును చేసే ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా కొంతమంది వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిపై హక్కులు చూపేందుకు ప్రయత్నించారని, అదే వ్యక్తులు మళ్లీ కబ్జా యత్నం చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ పోలీసుల ఉక్కుపాదం: మార్చిలో 120 కేసులు నమోదు

కరీంనగర్, ఏప్రిల్ 08: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. మార్చి నెలలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 120 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 139 వాహనాలను స్వాధీనం చేసుకుని, 161 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ వారీగా చర్యలు: టౌన్ డివిజన్‌లో 15 కేసులు నమోదు చేసి, 12 వాహనాలు స్వాధీనం చేసుకుని, 15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

రూరల్ డివిజన్‌లో అత్యధికంగా 73 కేసులు నమోదు చేసి, 79 వాహనాలు స్వాధీనం చేసుకుని, 98 మంది నిందితులపై కేసులు నమోదు చేశారు.

హుజురాబాద్ డివిజన్‌లో 32 కేసులు నమోదు చేసి, 48 వాహనాలు స్వాధీనం చేసుకుని, 48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

పోలీస్ స్టేషన్ వారీగా గణాంకాలు: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 కేసులు నమోదు చేసి, 36 వాహనాలు స్వాధీనం చేసుకుని, 40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.



జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు, 24 వాహనాలు, 24 మంది నిందితులు నమోదు అయ్యారు.

ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదు అయ్యాయి.

మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసులు, 10 వాహనాలు, 15 మంది నిందితులు గుర్తించబడ్డారు.

కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు నమోదు చేసి, 6 వాహనాలు స్వాధీనం చేసుకుని, 9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

ఈ ఏడాది (మార్చి వరకు) సమగ్ర గణాంకాలు: 2026లో మార్చి వరకు మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేశారు.

డివిజన్ వారీగా చూస్తే టౌన్‌లో 24 కేసులు, రూరల్‌లో 139 కేసులు, హుజురాబాద్‌లో 82 కేసులు నమోదు అయ్యాయి. అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com